ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

APRIL 21 - 27, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 115 | పేజీలు : 5

ఏయూ@99

ANDHRA UNIVERSITY

ఘనంగా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

99వ ఏటా అడుగుపెట్టిన ఆంధ్రవిశ్వవిద్యాలయం

సర్ సీఆర్ రెడ్డికి..వర్సిటీ అధికారులు ఘన నివాళి

SIR CATTAM RAMAL REDDY

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం తన 98 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని ముగించుకొని 99వ ఏటా అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల వర్సిటీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌ల సారధ్యంలో వర్సిటీ ఉన్నతాధికారులు ఘనంగా నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం వద్ద నున్న వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి సర్ కట్టమంచి రామ లింగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా సెనేట్ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఆచార్యులు, విద్యార్థులను

తరువాయి 4 లో

బీఈడీ విద్యార్థులకు

కాగ్నిజెంట్ స్కాలర్‌షిప్

DEPARTMENT OF EDUCATION
ANDHRA UNIVERSITY
VISAKHAPATNAM

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు కాగ్నిజెంట్ స్కాలర్‌షిప్ సాధించారు. ఈ మేరకు వారికి ఉత్తర్వూలు అందాయి. విభాగానికి చెందిన 11 మంది విద్యార్థులు రూ. 70 వేలు చొప్పున ఈ స్కాలర్‌షిప్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల ఆయా విద్యార్థులకు ఉత్తర్వూల ప్రతులను అందజేశారు. రికార్డు స్థాయిలో స్కాలర్‌షిప్ సాధించడం పట్ల వారందరినీ అభినందించారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగ విద్యార్థుల స్ఫూర్తితో వర్సిటీ ఆర్ట్స్ కళాశాల పరిధిలోని మరిన్ని విభాగాల విద్యార్థులు స్కారల్‌షిప్ ప్రోత్సాహాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు, ఆచార్య నాగరాజ కుమారి, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

పుస్తక విజ్ఞానాన్ని పెంపొందించాలి

ఏయూలో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

PADMASRI
Dr. S.R. RANGANATHAN
Prof. G. NAGESWARA RAO
VICE-CHANCELLOR
ON 06-10-2016
Prof. C. SASIKALA
LIBRARIAN

ఏయూ న్యూస్, ఏప్రిల్ : పుస్తక విజ్ఞానాన్ని నేటి తరం యువతీయువకులు పెంపొందించుకోవాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ వి.ఎస్.కృష్ణ కేంద్రియ గ్రంథాలయం చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య పి.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని ఎస్.ఆర్.రంగనాథన్, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుస్తకం నుంచి లభించే విజ్ఞానం వ్యక్తి వికాసానికి బాటలు వేస్తుందన్నారు. ఆధునిక విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్నప్పటికీ పుస్తక విజ్ఞానానికున్న ప్రాధన్య తగ్గలేదన్నారు. బహుముఖ సంపన్నులైన ఎందరో రచయితలు, కవులు వారి రచనల ద్వారా సమాజానికి ఎంతో విలువైన విజ్ఞానాన్ని పంచారన్నారు. ఇలాంటి విజ్ఞానాన్ని ప్రతి విద్యార్థి ఒడిసిపట్టాలన్నారు. ఈ దిశగా లైబ్రరీ ఉద్యోగులు విద్యార్థులకు ఆసక్తి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ఇంజనీరింగ్ కళాశాలకు

అటానమస్ హోదా పునరుద్ధరణ

ANDHRA UNIVERSITY

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదాను పునరుద్ధరిస్తూ యూనివర్సిటీ గ్రేండ్స్ కమిషన్ (యూజీసీ) ఉత్తర్వులు జారీ చేసింది. 2031 వరకు ఈ హోదాలో ఇంజనీరింగ్ కళాశాల కొనసాగనుంది. ఈ మేరకు యూజీసీ ఉత్తర్వూలు ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయానికి అందాయి. ఆ ఉత్తర్వులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ నుంచి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు స్వీకరించారు. ఇది వర్సిటీకి శుభపరిణామమని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. ఈ హోదాతో ఇంజినీరింగ్ కళాశాల మరిన్ని ఉన్నత స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఓఎస్‌డీలు ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కళింగాంధ్ర కథా జాడ

పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ

ఏయూ న్యూస్, ఏప్రిల్ : కళింగాంధ్ర కథా జాడ పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. గురజాడ నుంచి ఇప్పటి వరకు ఉన్న నాలుగు తరాల కథలు ఈ పుస్తకంలో పొందుపరిచారు. కళింగాంధ్ర సామాజిక పరిణామం తెలిపేలా పుస్తకం నిలుస్తుందని పుస్తక ఆవిష్కరణ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. ఉత్తరాంధ్ర రచయితల మనోభావాలు ఈ కథల్లో దర్శనమిస్తాయన్నారు. ఉత్తరాంధ్ర సమస్యలు, వాటి నివారణపై ఆలోచనలు రేకెత్తించేలా కథలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, పుస్తక సంపాదకుడు అట్టాడ అప్పలనాయుడు, చీకటి దివాకర్, ఏయూ ఆచార్యులు ఎ.సీతారత్నం, జె.విజయ భారతి, కె.రాజమాణిక్యం పాల్గొన్నారు.

శిక్షణ శిబిరం పోస్టర్ ప్రారంభించిన వీసీ

ఏయూ న్యూస్, ఏప్రిల్ : నవరస థియేటర్స్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో వచ్చే నెల 1వ తేదీ నుంచి బాలబాలికల నటనా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పి.వి.రమణమూర్తి తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగసాయి నాటక గ్రంథాలయం సహాయంతో నెల రోజుల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడాన్ని అభినందించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ దరి రంగసాయి నాటక గ్రంథాలయ ప్రాంగణంలో శిబిరం జరుగు తుందన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాలకు 98484 61959, 86395 07458 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్ఆర్, హేమావెంకటేశ్వరి, డాక్టర్ కె.వెంకటరావు, బి.కృష్ణమూర్తి, ఎన్. తేజా, తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి ప్రత్యేక యోగా శిబిరాలు

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో చిన్నారుల కోసం ప్రత్యేక యోగా శిక్షణ శిబిరాన్ని వచ్చే నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ మేరకు కేంద్రం సంచాలకుడు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు.భానుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 7 నుంచి 15 సంవత్సరాలు వయస్సు కలిగిన బాలబాలికలు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునన్నారు. ప్రతి రోజు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. యోగా విలేజ్‌లో మే 1 నుంచి సాధారణ యోగ, స్థూలకాయ నివారణ శిబిరాలను సైతం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి 8, ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సాధారణ యోగా, సాయంత్రం 4 నుంచి 5, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు స్థూలకాయ నివారణ శిబిరాలు నిర్వహించనున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు 94944 01919, 93980 19922 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కవుల కృషితో సామాజిక రుగ్మతల నిర్మూలన

ఏయూ న్యూస్, ఏప్రిల్ : సామాజిక రుగ్మతలను నిర్మూలించే విధంగా ఉత్తరాంధ్ర కవులు కృషి చేశారని ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహా రావు అన్నారు. ఇటీవల ఏయూలో నిర్వహించిన ఉత్తరాంధ్ర అభివృద్ధి, సాహిత్యంలో ప్రతిఫలాలు అంశంపై జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సు కన్వీనర్ ఆచార్య సీతారత్నం మాట్లాడుతూ రచనల్లో ఆధునిక భావజాలం అందించి సమనత్వ భావజాల ఆవశ్యకతలను మొదటి ఉత్తరాంధ్ర గుర్తించిందన్నారు. విశిష్ట అతిథి రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ సాహిత్యంలో వచ్చిన వైవిధ్యభరిత సాహిత్య ప్రక్రియలపై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మీయ అతిథి చీకటి దివాకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సాహిత్యంపై విశ్వవిద్యాలయాలలో మేధో మథనం జరగాలని సూచించారు. విశిష్ట అతిథి ఆచార్య హనుమంతు లజపతిరాయ్ మాట్లాడుతూ ప్రపంచీకరణ దృష్టి కోణంలో సాహిత్యాన్ని కవులు రాయాలన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావును సత్కరించారు. నిర్వాహకులు ఏయూ హిందీ విభాగం ఆచార్యులు కె.విజయ భారతి ఈ సదస్సుకు సహ కన్వీనర్‌గా వ్యవహరించారు. మూడు జిల్లాల నుంచి 120 మంది కవులు, రచయితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు సిరికి స్వామినాయుడు, పాయల మురళీకృష్ణ, లండ సాంబమూర్తి, గౌరీ శంకర్ శివరాం, ఉపద్రష్ట శర్మ, కూర్మారావు, స్వరాజ్యం రవణమ్మ, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఐపీఆర్ చైర్ ఆధ్వర్యంలో

పీజీ డిప్లమా కోర్సు ప్రారంభం

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మేథో హక్కుల అంశంలో పీజీ డిప్లమా కోర్సును అందుబాటులోకి తెచ్చింది. పీజీ డిప్లమా ఇన్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పేరిట ఈ కోర్సును వర్సిటీ రూపొందించింది. ఈ మేరకు కోర్సుకు సంబంధించిన బ్రోచర్‌ను అంతర్జాతీయ మేథో హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల ఏయూ సెనేట్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. భవిష్యత్‌లో ఈ కోర్సు వర్సిటీకి ప్రత్యేక గుర్తింపు తెస్తుందన్నారు. నేటి బీజీ బీజీ జీవితంలో మేధోపరమైన హక్కులపై కూడా యువత అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం విశ్వవిద్యాలయంలో అత్యధికంగా పేటెంట్లు సాధించిన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, టీ కాబ్స్–ఈ సంస్థ నిర్వాహకుడు వై.రవికిరణ్, ఆచార్య సి.ఎన్.వి.సత్యనారాయణరెడ్డిలను సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. దీంతో పాటు అంతర్జాతీయ మేథో హక్కుల దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రకటించడంతో పాటు వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వీసీలు ఆచార్య బీల సత్యనారాయణ, ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, ఆచార్య వి.బాలమోహన్‌దాస్, ఏయూ ఐపీఆర్ చైర్, చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, వర్సిటీ ప్రిన్సిపల్స్ ఆచార్య నరసింహారావు, ఆచార్య శశిభూషణరావు, ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య శోభశ్రీ, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య భట్టిలతో పాటు వర్సిటీ డీన్లు, డైరెక్టర్లు, చీఫ్ వార్డెన్లు, విభాగాధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ వారం డాక్టరేట్లు

ప్రత్యూషకి డాక్టరేట్

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని శ్రీమతి కొదమల ప్రత్యూషకు డాక్టరేట్ లభించింది. ఏయూ పర్యావరణ శాస్త్ర విభాగంలో 'జియోస్పేషియల్ స్టేడీ ఆన్ మలేరియ రిస్క్ ప్రిడిక్షన్ అండ్ మేపింగ్ ఆఫ్ ఇంటీగ్రెటడ్ ట్రైబల్ డవల్పమెంట్ ఏజెన్సీ, పాడేరు రీజియన్, ఇండియా యూజింగ్ స్మర్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో ప్రత్యూషకు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎ.సాల్మన్‌రాజు పర్యవేక్షణలో ప్రత్యూష పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు ప్రత్యూషకు అభినందనలు తెలియజేశారు.

తులసికి డాక్టరేట్

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని కె.తులసికి డాక్టరేట్ లభించింది. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఏ స్టడీ ఆన్ యూజ్ ఆఫ్ ఫాస్ఫోజిప్సం న్యూట్రలైజ్డ్ బై లైమ్ మిక్స్ సెలెక్టెడ్ ఆల్కలీ ఇండస్ట్రియల్ బై ప్రొడక్ట్స్ అండ్ జియో సింథటిక్ క్లే లైనర్ ఇన్ కాంపోజిట్ బేస్ లైనింగ్ సిస్టం ఆఫ్ ఫాస్ఫో జిప్సం పాండ్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో కె.తులసి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో తులసి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు తులసికి అభినందనలు తెలియజేశారు.

రవిరామ్‌కు డాక్టరేట్

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి కొలిపాక రవిరామ్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో 'రౌటింగ్ ప్రోటోకాల్ అప్టిమైజేషన్ ఆఫ్ డబ్యుఎస్ఎన్ఎస్ ఫర్ అండర్‌వాటర్ ఎకౌస్టిక్ అండ్ మెడికల్ అప్లికేషన్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో రవిరామ్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో రవిరామ్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు రవిరామ్‌కు అభినందనలు తెలియజేశారు.

భారత్‌ను విశ్వగురువుగా నిలపడంలో

అందరూ భాగస్వాములు కావాలి

ఏయూ న్యూస్, ఏప్రిల్ : భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఏఐసీటీఈ చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ద చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. ఇటీవల ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో బ్రెయిన్ ఓ విజన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్‌ను సూపర్‌పవర్‌గా తీర్చిదిద్దడంలో వర్సిటీలు, వర్సిటీ ఆచార్యుల పాత్ర కీలకమన్నారు. భవిష్యత్తులో ఆర్ట్స్, సైన్స్, న్యాయ, ఫార్మసీ విభాగాలు, కళాశాలలు, పాఠశాలల్లో సైతం ఈ అవార్డులను ప్రధానం చేయాలని చంద్రశేఖర్ సూచించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా విద్య, పరిశోధన రంగాలలో విశేష సేవలు అందించిన ఆచార్యులు, యాజమాన్యాలు, ప్లేస్మెంట్స్ సాధించిన పరిశోధకులను సత్కరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం యువతకు వారి నైపుణ్యాలే అవకాశాలు సృష్టిస్తాయన్నారు. ఆచార్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించాలన్నారు. బ్రెయిన్ ఓ విజన్ సంస్థ సీఈవో డి.గణేష్ నాగు మాట్లాడుతూ 12 రాష్ట్రాలకు చెందిన 320 మంది ఆచార్యులు, కళాశాలల నిర్వాహకులు, ప్లేస్మెంట్ అధికారులు, పరిశోధకులను సత్కరించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల ఓటింగ్ విధానంలో వీరిని ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సరీ వ్స్ నౌ సంస్థ డైరెక్టర్ జి. భాస్కర్, సిటో హెల్త్ కేర్ సం స్థ సీఈవో ఎస్.వి.కృష్ణ ప్రసాద్ ధనేకు సంస్థ ప్రతి నిధి డి.కె.ఆర్.కె. రవిప్రసాద్ పాల్గొన్నారు.

జీఎస్ఐ వర్క్‌షాప్‌కు

హాజరైన ఏయూ విద్యార్థులు

ఏయూ న్యూస్, ఏప్రిల్ : జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా విశాఖపట్నం బ్రాంచ్‌లో నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌కు ఆంధ్రా యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని జియోఫిజిక్స్ విభాగం విద్యార్థులు హాజరయ్యారు. ఎమ్మేస్సీ మెరైన్ జియోఫిజిక్స్ , ఎమ్మేస్సీ టెక్ జియోఫిజిక్స్ నుండి ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరై పలు అంశాలపై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.జగన్నాథరావు సమన్వయం చేయగా పరిశోధకుడు వినోద్ మాథ్యూస్ పర్యవేక్షించారు. సైంటిస్ట్ నాయుడు బాదిరెడ్డి , సీనియర్ జియాలజిస్ట్ హర్ష , జియోఫిజిసిస్టులు రాంబాబు, వెంకటేష్ భూకంప, గురుత్వాకర్షణ, అయస్కాంత పద్ధతులపై ఉపన్యాసాలు అందించారు. ఈ వర్క్షాపు ద్వారా జిఎస్ఐలో జరిగిన జియోఫిజికల్ అధ్యయనాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను వివరించి విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించారు. జియోఫిజిక్స్ విభాగం తరపున విద్యార్థులు జిఎస్ఐ విశాఖపట్నం డిప్యూటీ డైరెక్టర్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

పదో తరగతి ఫలితాల్లో

ఏయూ విద్యార్థులు సత్తా

584 మార్కులు సాధించిన విద్యార్థిని దాక్షాయణి

అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూ తెలుగు మీడియా పాఠశాలలో

ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు మాధ్యమం పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో 77 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది పాఠశాల నుంచి మొత్తం 53 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 41 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో పాటు పాఠశాల విద్యార్థిని అంజూరి భవానీ 511 మార్కులు సాధించి పాఠశాల టాఫర్‌గా నిలిచారు. ఓవరల్‌గా పాఠశాల 77 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు ఉన్నతాధికారులు, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రగతి కనభరిచారు. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా సత్తా చాటారు. నాడు-నేడు ద్వారా రాష్ట్ర ప్రభుత్వంలో కార్పోరేటర్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లోను సౌకర్యాలు అందించిన విషయం తెలిసిందే. ఇందులో బాగంగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఇంగ్లీష్, తెలుగు మీడియం పాఠశాలలు సైతం అభివృద్ధి ముంగిట నిలిచాయి. సౌకర్యాలు, బోధన ప్రమాణాలు మెరుగవ్వడంతో విద్యార్థులు వాటిని వినియోగించుకుని పదోతరగతి అద్భుత ఫలితాలు సాధించారు. దీంతో ఈ ఏడాది ఆయా పాఠశాలల ఉత్తీర్ణత శాతం సైతం పెరిగింది.

ఏయూ ఇంగ్లీషు మీడియా పాఠశాలలో

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల పాఠశాలకు చెందిన విద్యార్థిని దాక్షాయణి 584 మార్కులు సాధించింది. అదే విధంగా పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు 500కిపైగా మార్కులను సాధించారు. మొత్తం పాఠశాల నుంచి 66 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 65 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 54 మంది ప్రధమ శ్రేణిలో, 11 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులను, విద్యార్థులను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

A.U. ENGLISH MEDIUM
HIGH SCHOOL

A.U. ENGLISH MEDIUM
HIGH SCHOOL

ఏయూ@99

మొదటి పేజీ తరువాయి

ఉద్దేశించి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ యువత జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి వర్సిటీ నిరంతరాయంగా సేవలు అందిస్తోందన్నారు. విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా మలచే ప్రక్రియలో వర్సిటీ గత ఉపకులపతులు అందించిన సేవలు, ప్రమాణాలు, విలువలను నేటికీ కొనసాగిస్తున్నా మన్నారు. ఏయూ ప్రస్తానం నేడు అనేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు కలిగి ఉండే విధంగా సాగిందన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసం కలిగించే విద్యను ఇక్కడ అందించడం జరిగిందన్నారు. ఏయూకు ప్రతీ విద్యార్థి భవిష్యత్తూ ప్రధానమన్నారు. ప్రస్తుతం ఏయూలో 59 దేశాలకు చెందిన వెయ్యిమందికి పైగా విదేశీవిద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర అంశాలలో ప్రతీ విద్యార్థికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ మాట్లాడుతూ ఏయూ నేడు నూతన చరిత్రను లిఖించిందన్నారు. ఇంజనీరింగ్‌తో పోటీ పడుతూ సైన్స్, ఆర్ట్స్, న్యాయ, ఫార్మశీ విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం అభినందనీయమన్నారు. మాజీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ విద్య, పరిశోధన, ఆవిష్కరణ రంగాలలో ఏయూ దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తోందన్నారు. మాజీ వీసీ ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ దేశంలో అత్యంత సుందరమైన వర్సిటీల్లో ఒకటిగా ఏయూ నిలుస్తుందన్నారు. ఈ వర్సిటీలో చదువుకోవడం, ఈ వాతావరణాన్ని ఆశ్వాధించడం విద్యార్థులకు ఒక వరం అన్నారు. వర్సిటీ పూర్వవిద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్‌రాజా మాట్లాడుతూ వర్సిటీ ప్రగతిలో పూర్వవిద్యార్థుల సంఘం కీలక భాగస్వామిగా నిలుస్తుందన్నారు. వర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీ పూర్వవిద్యార్థులు వీసీ ఆచార్య ప్రసారదెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపల్స్ ఆచార్య నరసింహారావు, ఆచార్య శశిభూషణరావు, ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య శోభశ్రీ, ఆచార్య విజయలక్ష్మీ, ఆచార్య భట్టిలతో పాటు వర్సిటీ డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, భోధన, భోధనేతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

SIR CATTAMANCHI RAMALINGAREDDY VIHAR

‘లింగ అసమానతలు’ పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆచార్యులు కె.రాజమాణిక్యం రచించిన బియాండ్ ట్రెడిషన్స్- భామస్ దళిత ఫెమినిజం అండ్ ద ఛాలెంజ్ డిస్పారిటీస్ ఇన్ సౌత్ ఇండియన్ సొసైటీ పుస్తకాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత రాజమాణిక్యంను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, చీఫ్ వార్డెన్లు ఆచార్య ఎ.కె.ఎం.పవార్, ఆచార్య వినుత తదితరులు పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలో లింగ అసమానతలను నిశితంగా పరిశీలించి అధ్యయనం చేసి దానిపై సమగ్ర వివరాలతో రూపొందించిన రచనగా ఈ పుస్తకం నిలుస్తుందని రచయిత ఆచార్య రాజమాణిక్యం తెలిపారు. భారతీయ దళిత స్త్రీల ఆత్మగౌరవం పునరుద్ధరించాలను నొక్కిచెబుతుందన్నారు.

పార్మశీ హాస్టల్ కార్యాలయాన్ని పరిశీలించిన వీసీ

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల హాస్టల్ భవనాన్ని, చీఫ్ వార్డెన్ కార్యాలయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి శనివారం ఉదయం సందర్శించారు. కార్యాలయం పనితీరుతో పాటు ఫైల్స్ నిర్వహణ, ఆటోమేషన్ విధానం, డైలీ రిపోర్ట్ తయారీ, మెయింటెనెన్స్ ఏర్పాట్లును నిర్వహిస్తున్న విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. హాస్టల్ ఆదాయం, ఖర్చులు తదితర వివరాలను చీఫ్ వార్డెన్ ఆచార్య ఏ.కె.ఎం.పవార్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఉపయుక్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. వాటి వివరాలను ఆచార్య పవర్ వీసీకి వివరించారు. హాస్టల్ విద్యార్థులకు సౌకర్యాలను అందించే విషయంలో రాజీపడొద్దని ఈ సందర్భంగా వీసీ వారికి సూచించారు. హాస్టల్ ప్రాంగణంతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వర్సిటీ పరంగా హాస్టల్ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందిస్తామని వీసీ ప్రసాద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఫార్మశీ కలాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, పలవురు వర్సిటీ ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ కళాశాలలో

వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

ANDHRA UNIVERSITY
Dr.Durgabhai Deshmukh
Center for Women's Stud
INTERNATION

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్సిటీ న్యాయ కళాశాల ఆవరణలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి విద్యార్థులతో కలిసి ఆవిర్భావ వేడుకులను నిర్వహించారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ కార్యాలయం ఆవరణలో ఒక మొక్క నాటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్ పర్సన్ ఆచార్యు కోణాల సీతామానిక్యం, ఆచార్య రాజ్యాలక్ష్మి, ఆచార్య చంద్రకళ, ఆచార్య పాణిగ్రాహి, డాక్టర్. కె.పల్లవి, డాక్టర్ ఎల్‌వీకే ప్రసాద్, బత్తిన బాలాజీలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ANDHRA UNIVERSITY
Dr.Durgabhai Deshmukh
Center for Women's Stud

అచీవర్స్ డే నిలిచిపోవడంపై అసంతృప్తి

పిల్లల ఉన్నతిని చూడలేకపోయామన్న పలువురు తల్లిదండ్రులు - మంచి అవకాశం కోల్పోయామని విద్యార్థుల ఆవేదన

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించ తలపెట్టిన సైన్స్ కళాశాల విద్యార్థుల అచీవర్స్ డేకు జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం అనుమతి నిరాకరించడంపై వారి తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. తమ పిల్లల జీవితంలో అపురూప ఘట్టాన్ని వీక్షించే అవకాశం కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ కళాశాలల పరిధిలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలోనే నియామక పత్రాలు అందించడంతో పాటు వారి తల్లిదండ్రులను సత్కరించే విధంగా వర్సిటీ అచీవర్స్ డే వేడుకలు ఏటా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతేడాది మాదిరిగానే ఈ ఏడాది సైన్స్ కళాశాల పరిధిలో ఈ వేడుకలు గత శుక్రవారం నిర్వహించాలని వర్సిటీ అధికారులు భావించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయగా సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా తరలివచ్చారు. అయితే కొన్ని పత్రికల్లో వచ్చిన అసత్య కథనాల నేపథ్యంలో ఎన్నికల కోడ్ సాకుగా చూపుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని రద్దు చేసింది. దీంతో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎదుట విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అంతృప్తి వ్యక్తం చేశారు.

ANDHRA UNIVERSITY

మంచి అవకాశం కోల్పోయాం

గతంలో ఎప్పుడూ మా తల్లిదండ్రులకు సన్మానం చేసే అవకాశం మాకు లభించలేదు. దీంతో అచీవర్స్ డే ద్వారా మా తల్లిదండ్రులను సత్కరించాలని అనుకున్నాను. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ముందు ఎంతో సంతోషంగా ఫీల్ అయ్యాను. అయితే చివరి నిమింషంలో అనుమతి నిరాకరించారని తెలిసి బాధేసింది. కార్యక్రమం రద్దుకావడంతో మంచి అవకాశం కోల్పాయాను. అధికారులు పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకొనివుంటే బాగుండేది.

– **పి.ఆర్.ఎస్.వరప్రసాద్,** స్టాటస్టిక్స్ విభాగం విద్యార్థి

కుటుంబమంతా వచ్చాం

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నారు. రెండేళ్ల పీజీ కోర్సుతో వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల ఆనందాన్ని వారి తల్లిదండ్రులతో కలిసి పంచుకునే విధంగా ప్రత్యేకంగా అచీవర్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇది నిజంగా ఆనందదాయకం. ఈ అచీవర్స్ డే కార్యక్రమంలో పాల్గొనడానికి మా కుటుంబం అంతా కలిసివచ్చాం. వారికి పరీక్షలు అయిపోతున్నాయి, ఉద్యోగాలలో చేరిపోతారు అనుకున్నాం. కాని కార్యమ్రం నిలిచిపోయింది. మళ్లీ అచీవర్స్ డే నిర్వహించడం సాధ్యమయ్యే విషయం కాదు.

– **పి.రత్నకుమార్స్వామి,** ఓ విద్యార్థి తండ్రి

ఆనంతరం ఆవిరయ్యింది

తమ పిల్లల భవిష్యత్తును కళ్లారా చూడాలని ఎంతో ఆశతో సుదూర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు వచ్చారు. అచీవర్స్ డే కు అనుమతి రద్దు చేశారని తెలియడంతో వారి ఆనందం ఆవిరైంది. పక్కనే ఉన్న ఓ వర్సిటీలో ఇటువంటి కార్యక్రమాలు స్వేచ్ఛగా జరుపుకొంటున్నారు. అయితే కొన్ని పత్రికలు కావాలని ఏయూ విషయాలను రద్దంతం చేస్తున్నాయి. గీతంకు ఒక న్యాయం, ఏయూకు ఒక న్యాయంగా వ్యవహారిస్తున్నాయి. ఓ పత్రికలో రాసినంత మాత్రాన ఇలా అనుమతులను అర్ధంతరంగా రద్దు చేయడం సరికాదు. విద్యార్థులు, తల్లిదండ్రుల పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఇలాంటి మంచి కార్యక్రమాలు వర్సిటీలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

– **సిహెచ్. ధనరాజ్,** విద్యార్థిని తండ్రి

Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422